
# జీజీహెచ్‌లో యూత్ టైం బ్యాంక్...జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 17. జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ టైం బ్యాంకు సేవలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం న్యూ జీజీహెచ్‌లో యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి చేయూతతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఓపీడీ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ, స్కానింగ్ బ్లాక్ తదితర ప్రాంతాల్లో యూత్ టైం బ్యాంక్ విధానం కింద యువత అవసరమైన వారికి సేవలు అందించనుంది. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులు తదితరులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 20 నుంచి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రోజూ సేవలు అందిస్తారు. టైం బ్యాంకు విధానంలో సేవలు అందించే వారికి ఇంటర్న్‌షిప్‌లో ప్రత్యేక మార్కులు కూడా ఇచ్చేందుకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువత అవసరమైన వారికి సేవలు అందించేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. యూత్ టైం బ్యాంక్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం పెంపొందడమే కాకుండా, సమాజంలో పరస్పర సహకారం బలపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చూపుతున్న సేవాస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, ఆర్ఎంవో డా. పద్మావతి, ఆంధ్ర లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్ల భవన సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు





పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17: కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ నుంచి రూ.21లక్షలు, డి ఎం ఎఫ్ నిధి నుంచి రూ.9 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రూ.30 లక్షల నిధులతో నిర్మిస్తున్న 20 మరుగుదొడ్లు, 20 యూరినల్స్, సింక్ లు, కొళాయి కనెక్షన్లు, నీటి వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, యూరినల్స్ ఏర్పాటు చేయడాన్ని పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు ఉండాలని సూచించారు. భవన సముదాయంలో ఎగ్జిస్టెడ్ ఫ్యాన్లు, వంటి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. భవన సముదాయానికి బోర్డు, ప్రహరీ గోడ వెలుపల వైపు చిత్రాలు వేయించాలని, వారంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, డీఈ, ఎఇ, గుత్తేదారుడు, తదితరులు ఉన్నారు.

# మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నప్పుడే మహిళ సాధికారత సాధ్యం...మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ..






పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకొని స్వతంత్రంగా వ్యవహరించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో సొసైటీ ఫర్ పబ్లిక్ లా అండ్ గవర్నెన్స్ విట్ ఏపీ- స్కూల్ ఆఫ్ లా వారు నిర్వహించిన బ్రీర్స్ అండ్ బిల్డింగ్ ఫ్యూచర్స్ ఉమెన్స్ ఇన్ లీడర్షిప్ ఇన్ ది కాంటెంపోరారీ వరల్డ్ అనే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..గతంతో పోల్చుకుంటే మహిళలు, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు సాగుతున్నారని ఇంకా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం ఇంటి నుండే మొదలు కావాలన్నారు. ఆడ,మగ అనే తేడా లేకుండా సమానంగా చూసే సంస్కృతి పెంపొందించాలన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నప్పటికీ పదవుల్లో ఆడవారు ఉన్న పెత్తనం మాత్రం మగవారి చేతిలో సాగుతుందని ఈ విధానానికి స్వస్తి పలికి మహిళల స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. చదువుకునే మహిళలకు వివాహమైనప్పుడు వారి విద్యకు ఆటంకం కలగకుండా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో మెటర్నటీ లివ్స్ ను మంజూరు చేయాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని చట్టాలు చేసే చట్టసభల్లో కీలక భూమిక పోషించాలన్నారు. మహిళల రక్షణ, సంరక్షణ ఏ ఒక్కరి బాధ్యత కాదని అది సమాజం మొత్తం సమిష్టి బాధ్యతన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలైన బాల్యవివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు, సోషల్ మీడియా మిస్ లీడ్స్ వంటి అంశాలకు వ్యతిరేకంగా మహిళా కమిషన్ పనిచేస్తుందని సమాజం కూడా వీటికి వ్యతిరేకంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనేది అత్యంత కీలకమైనది.మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి మరియు దేశ నిర్మాణానికి కూడా బలమైన పునాదులుగా నిలుస్తారన్నారు.ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మహిళల హక్కులను కాపాడేందుకు, వారికి న్యాయం అందించేందుకు, భద్రతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. మహిళల సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాకుండా వారికి అవగాహన కల్పించడం కూడా మా ముఖ్య బాధ్యతగా భావిస్తున్నామన్నారు....

# రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.



అమరావతి.పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దివ్యాంగుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తించనుందని వెల్లడించారు. ఈ పథకాన్ని మార్చి 18న ముఖ్యమంత్రిప్రారంభించనున్నారని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ముఖ్యమంత్రి కట్టుబాటుకునిదర్శనమన్నారు.ప్రస్తుతం కొన్ని బస్సుల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉన్నప్పటికీ, ఇప్పుడు చాలా సేవల్లో పూర్తిస్థాయి ఉచిత ప్రయాణం అందించడం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. మిగిలిన నాన్‌స్టాప్, సప్తగిరి, అల్ట్రా డీలక్స్, అంతర్రాష్ట్ర సర్వీసుల్లో ఇప్పటికే ఉన్న రాయితీలు కొనసాగుతాయని చెప్పారు.రాష్ట్రంలో సుమారు 11 లక్షల మందిదివ్యాంగులుఉన్నప్పటికీ,అందులోకేవలం2 లక్షల మంది మాత్రమేపాస్విని యోగించుకుంటున్నారని, తాజా నిర్ణయంతో మరింతమంది ఈ సదుపాయం పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# జాతీయ సదస్సులో గుంటూరు మెడికల్ కాలేజీకి డబుల్ విజయం...ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి....



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. గుంటూరు మెడికల్ కాలేజీ మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ వైద్య విద్యార్థులు జాతీయ సదస్సులో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించడం విశేషం. డాక్టర్ నమ్రితా ఓరల్ ప్రెజెంటేషన్‌లో ప్రథమ బహుమతి గెలుచుకోగా, డాక్టర్ వీణ ప్రియా పోస్టర్ ప్రెజెంటేషన్‌లో మొదటి స్థానం దక్కించుకుని కాలేజీకి గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి విజేతలను అభినందిస్తూ, పరిశోధన అనేది వైద్య రంగంలో అత్యంత కీలకం. పరిశోధనల ద్వారానే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు అని తెలిపారు. గుంటూరు మెడికల్ కాలేజీలో మరింత పరిశోధనలను ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ నమ్రితా, రేబీస్ సమగ్ర నిర్వహణ (రబిస్ కంప్రెహేన్సివే మానేజ్మెంట్ ) అంశంపై డాక్టర్ హనీ రాజేష్, అసిస్టెంట్‌ప్రొఫెసర్ మార్గదర్శకత్వంలో పరిశోధన నిర్వహించారు.డాక్టర్ వీణప్రియా,డాక్టర్‌విష్ణునందన్ మార్గదర్శకత్వంలో ఆంటీబయాటిక్స్ స్వీయ వినియోగ ధోరణులు ( సెల్ఫ్ – మెడిటేషన్ పెట్టర్న్ అఫ్ ఆంటిబయోటిక్స్ ) పై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విష్ణునందన్ మాట్లాడుతూ, తమ అధ్యయనంలో సుమారు 32% మంది వైద్యుల సలహా లేకుండా ఆంటీబయాటిక్స్ వినియోగిస్తున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ అలవాటు వల్ల తీవ్రమైన ఆంటీబయాటిక్ రెసిస్టెన్స్ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అడ్మిన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, అకాడెమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి, ప్రొఫెసర్ / ఇన్‌చార్జ్ హెచ్ఓడీ డాక్టర్ పూర్ణమ్మ, ఇతర అధ్యాపకులు, సహాయ ఆచార్యులు మరియు పీజీ వైద్యులు పాల్గొన్నారు...

# కూచిపూడి నృత్యంలో రాణిస్తున్న చిన్నారి

## పలువురి ప్రశంసలు పొందుతున్న సాయి మోక్షిత





భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 17: ఆదరణ కరువు అవుతున్న కూచిపూడి నృత్యంలో చిన్న వయసులోనే పలు ప్రదర్శనలు ఇస్తూ సమాజంలోని అందరి మన్ననలను పొందుతున్న మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన బెల్లంకొండ సాయి మోక్షిత. స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 7వ తరగతి చదువుచున్న బెల్లంకొండ "సాయి మోక్షిత"కూచిపూడి నృత్యంలో గోలి శ్రావణి వద్ద శిక్షణ పొందుచూ చిన్న వయసులోనే పలు ప్రదర్శనలలో పాల్గొని అందరి మన్ననలు పొందుచున్నది. చెరుకుపల్లిలో భారత్ రక్ష మాన్చ వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో కూచిపూడి నృత్యంలో ప్రథమ స్థానంలో మోక్షిత నిలిచింది. గుంటూరులో భారత్ రక్ష మంచ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో అండర్14 విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.స్పార్క్ ఆఫ్ ట్రెడిషన్ సంస్థ వారు గుంటూరులో నిర్వహించిన6 వందల 66 మంది పాల్గొనగా ఇన్స్పైరింగ్ ట్రెడిషనల్ డాన్స్ నందు మోక్షిత బహుమతి,మెరిట్ సర్టిఫికెట్ సాధించింది. సంక్రాంతి సంబరాలలో భాగంగా గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని బహుమతి మరియు సర్టిఫికెట్ సాధించింది. ప్రముఖ దేవాలయమైన శ్రీ అరుణచలేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ లంబోదర కల్చర్ వారు నిర్వహించిన జాతీయస్థాయి పోటీలలో పాల్గొని సాయి మోక్షితఅవార్డు సాధించింది.2025 మార్చి 15వ తేదీ ఒంగోలులో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది మహోత్సవాలలో పాల్గొని,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఒంగోలు మేయర్ సుజాతల చేతులు మీదగా స్వర్ణ నంది అవార్డును అందుకున్నది. అదేవిధంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ జి వినోద్ కుమార్ చేతుల మీదుగా మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదగా అవార్డు మరియు సర్టిఫికెట్ సాధించింది అంతేకాకుండా మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ వెంకటేశ్వర మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు చందోలు గ్రామం నందలి శ్రీ బొగలాముఖి అమ్మవారి దేవస్థానము మరియు చెన్నకేశ్వర స్వామి దేవస్థానము నందు గుల్లపల్లి గ్రామదేవతాలయము నందు పలు ప్రదర్శనలు ఇచ్చి స్థానికుల మన్ననలు పొందినది.ఈ మేరకు "సాయి మోక్షిత", శిక్షణ ఇచ్చుచున్న గోలి శ్రావణి ని,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు సాయి మోక్షిత ని అభినందించారు.అదే విధంగా టి ఎమ్ రావు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు ప్రధాన ఉపాధ్యాయురాలు విష్ణుమొలకల కోటేశ్వరమ్మ మరియు ఉపాధ్యాయులు సాయి మోక్షిత ని అభినందించారు.

# ఏసీబీ వలలో రాజువొమ్మంగి ఎస్ఐ

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై శివకుమార్



గంగవరం/ రాజువొమ్మంగి, పెన్ పవర్, మార్చి 17: వైసిపి నాయకుడి పై దాడి కేసులో పరారీలో ఉన్న నిందితుడికి స్టేషన్ బెయిల్ నలుగురు నిందితులపై రౌడీ షీట్ లేకుండా చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రాజువొమ్మంగి ఎస్సై ఉదాంతం. మండలానికి చెందిన వైసిపి నాయకుడు దాట్ల వెంకటరాజు పై ఇటీవల నలుగురు యువకులు దాడి చేసి తీవ్ర గాయాలు పాలు చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు ఒక నిందితుడు పరారీలో ఉండగా అతనిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు ఈ నేపథ్యంలో అతనికి స్టేషన్ బెయిల్ ఇచ్చే నిమిత్తం అలాగే రౌడీ షీట్ ఓపెన్ చేయకుండా ఉండేందుకు గాను ఎస్ ఐ శివకుమార్ గతంలో 25 వేల రూపాయలను తీసుకోవడం జరిగిందని తిరిగి మరో 15000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నిందితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్పి డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు మంగళవారం మండలంలోని కింద్ర జంక్షన్ వద్ద నిందితుల నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి విచారణ చేపట్టారు. ఈ దాడిలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు సతీష్ ,భాస్కర్ ,వాసు, కృష్ణ తదితరులు ఉన్నారు

## ప్రమాద బీమాతో ఆదుకున్న తెలుగుదేశం పార్టీ

### - బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేత:




పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17 బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం మండలం, పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన అక్కల కృష్ణారెడ్డి గతంలో రూ.100లతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఇటీవల ఆయన ప్రమాదవశాత్తు మరణించడంతో, ఆయన కుటుంబానికి పార్టీ తరపున రూ. 5 లక్షల ప్రమాద బీమా మంజూరైంది. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం కర్లపాలెం మండల పార్టీ జనరల్ సెక్రటరీ బాజీ, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ నక్కల వెంకటస్వామి నేడు కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల బీమా పత్రాన్ని అందజేశారు. కష్టకాలంలో పార్టీ అండగా నిలవడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతలపాటి వెంకటరామయ్య ఘనంగా (సి.వి.ఆర్) నామినేషన్...



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. గుంటూరు బార్ అసోసియేషన్ 2026––27 ఎన్నికలు ఈనెల 31వ తేదీన జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రముఖ సీనియర్ న్యాయవాది చింతలపాటి వెంకటరామయ్య (సివిఆర్) అధ్యక్షునిగా మంగళవారం ఉదయం నామినేషన్ వేశారు. పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు ఊరేగింపుగా వచ్చి బార్ అసోసియేషన్ ఛాంబర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి యంగలశెట్టి శివ సూర్యనారాయణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల కతీతంగా ప్రముఖ సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. తొలుత కోర్ట్ కాంపౌండ్ లోని న్యాయదేవతల విగ్రహాలకు మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అర్పించి ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు....

## విశ్వధన్ హోటల్‌పై విజిలెన్స్ దాడులు మూడు గ్యాస్ సిలిండర్లు సీజ్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 17: ఎడ్లపాడు: మండల పరిధిలోని పెప్సీ కంపెనీ ఎదురుగా, ఉన్నవ గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న విశ్వధన్ హోటల్‌పై మంగళవారం విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న మూడు గ్యాస్ సిలిండర్లను గుర్తించిన అధికారులు వాటిని సీజ్ చేశారు. భద్రతా కారణాల దృష్ట్యా సీజ్ చేసిన సిలిండర్లను ఎడ్లపాడులోని వీణా గ్యాస్ ఏజెన్సీకి అప్పగించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు హోటల్ యాజమాన్యంపై స్థానిక తహసీల్దార్ 6ఎ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎడ్లపాడు మండల డిప్యూటీ తహసీల్దార్ అనురాధ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ఉన్నవ గ్రామ వీఆర్వో జగన్మోహన్ రావు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బార్ కౌన్సిల్ సభ్యులుగా ఘనవిజయం సాధించిన ప్రముఖ న్యాయవాది ఉప్పలపాటి శ్రీనివాసరాజు...



పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. గుంటూరు జిల్లాలో నాకు ఓటు వేసి నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అన్నారు మరియు ఇది పార్టీలకతీతంగా జరిగిన ఎన్నిక అని రాష్ట్ర బార్ కౌన్సిల్లో విధివిధానాలు తెలుసుకొని క్రింది స్థాయి బార్ అసోసియేషన్లకు చిత్త శుద్ధితో అంకితభావంతో నిష్పక్షపాతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. రంగరాజు గారు మాట్లాడుతూ కేవలం ఆయన యొక్క కృషి పట్టుదల అంకుటిత దీక్ష తో పని చేశారని ఫలితంగా విజయం వారిని వరించినది కొనియాడారు ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, షేక్ బాజీ, కెవి సుబ్బారావు, యడ్లపాటి స్వరూపరాణి, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, బండి లక్ష్మణ్, నాగమల్లేశ్వరి యాదవ్, పాలపాటి రవికుమార్, దేసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రావూరు లక్ష్మీనారాయణ నారదాసు వీరమణి, సుధాకర్, దుర్గాభవాని శ్రావణకుమారి సరోజినీ పావని వైవీ సుబ్బారావు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ రెడ్డి పేరంటాలమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 17: నాదెండ్ల: మండలం సాతులూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డి పేరంటాలమ్మ తల్లి దేవస్థాన మొదటి వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.గ్రామానికి చేరుకున్న రాజశేఖర్ కి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జంపాని లక్ష్మీనారాయణ, గడ్డం బుచ్చారావు, నార్నె సాంబశివరావు, వజ్జా రవికుమార్, గొట్టిపాటి ఆనంద్ బాబు, ఈదర పోలయ్య, గొర్రె శివ, నర్రా బుజ్జి, వేజెండ్ల కోటేశ్వరరావు, వేజెండ్ల కోటి, గరికపాటి వెంకట్రామయ్య తదితర నాయకులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు విస్తరించాలి: సీపీఎంజీ బి.పి. శ్రీదేవి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 17: చిలకలూరిపేట : గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ బి.పి. శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం నరసరావుపేట పోస్టల్ డివిజన్ పరిధిలోని వేలూరు గ్రామ బ్రాంచ్ పోస్టాఫీసును ఆమె సందర్శించారు. అనంతరం చిలకలూరిపేటలోని శ్రీ శ్రీనివాసం ఫంక్షన్ హాల్‌లో సబ్ డివిజన్ పరిధిలోని 16 బ్రాంచ్ పోస్టాఫీసుల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్రాంచ్ పోస్టాఫీసుల ఆర్థిక స్థిరత్వం, సేవా ప్రమాణాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వ్యాపార అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా బ్రాంచ్ పోస్టుమాస్టర్లు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. తపాలా సేవల్లో విశేష ప్రతిభ కనబరిచిన నాగలక్ష్మి (కారిచోలు), రమాదేవి (గోవిందాపురం), ఉదయలక్ష్మి (గొట్టిపాడు)లను ఆమె అభినందించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటూ, సేవా ప్రమాణాలను మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా పోస్టుమాస్టర్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ యు. విజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎం.ఓ. వెంకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకులు కోటేశ్వరరావు కన్నుమూత

### నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 17: చిలకలూరిపేట : పట్టణంలోని చార్లెస్ కాన్వెంట్ సమీప నివాసి, పద్మాలయ స్టూడియో అధినేత మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైనం కోటేశ్వరరావు మృతి చెందడం పట్ల నియోజకవర్గ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు ముఖ్య నాయకులు కోటేశ్వరరావు నివాసానికి చేరుకుని, ఆయన భౌతికకాయానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీకి అందించిన సేవలు వెలకట్టలేనివని, ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, ఫొటోగ్రాఫర్‌గా వృత్తిరీత్యా ఎంతోమంది యువతకు మార్గనిర్దేశం చేసి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరీముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు పిల్లి కోటి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ధర లేక మొక్కజొన్న రైతు దిగాలు

పార్వతీపురం: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: మన్యం జిల్లాలో మొక్కజొన్న పంట అధిక విస్తీర్ణంలో సాగవుతోంది. ఈ ఏడాది ఈ సీజన్‌లో 9లక్షల క్వింటాళ్ల వరకు మొక్కజొన్న దిగుబడి అయ్యే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 31 వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా చేతులెత్తేస్తోంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ప్రయివేటు వ్యాపారులకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొక్కజొన్న క్వింటాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 కాగా మార్కెట్లో వ్యాపారులు రూ.1600 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు క్వింటాకు రూ.800 వరకు నష్టపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఎకరా మొక్కజొన్న సాగు చేస్తే 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది.

## వెదుళ్ళపల్లి పంచాయితీ అభివృద్ధి అధికారి ను దుర్భాషలాడిన వెదుళ్ళపల్లి విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17: రాష్ట్ర ఎలక్షన్ అధికారి ఆదేశాల మేరకు ఓటర్ లిస్టులో డోర్ నెంబర్ సరి చేయుటకు వెదుళ్ళపల్లి బూత్ నెంబర్ 37 బి ఎల్ ఓ న వీఆర్వో దేగల సత్యనారాయణ కి ఫోన్ ద్వారా సమాచారము అందించుచుండగా వారు ఈ ఓటర్ లిస్ట్ కి మాకు సంబంధం లేదు మేము తాసిల్దార్ ఆదేశాల మేరకే నడుచుకుంటాము మీరు ఎవరు మాకు పని పురమాయించడానికి అని మహిళా అని కూడా చూడకుండా ఫోన్ లోనే బూతుల పురాణంతో తను ఇష్టను రాజ్యముగా దూషించడం జరిగినది. అంతేకాకుండా మీ యొక్క డిప్యూటీ ఎంపీడీవో మరియు ఎంపీడీవో ఏమి పీక్కుంటారో పీక్కోండి అని నోటికి పట్టని పదజాలంతో దూషించడం జరిగింది . దీనిపై జిల్లా కలెక్టర్ కి, మరియు జిల్లా పంచాయతీ అధికారి వారికి మంగళవారం బాపట్ల మండలంలోని అందరూ గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ కూడా మెమోరాండం సమర్పించడం జరిగినది. దీనిపై బాపట్ల మండలంలోని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సంఘం చర్చించి సదరు విఆర్ఓ పై విచారణ జరిపి కేసు నమోదు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించి ఉన్నారు లేనిచో జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ ఏర్పాటు చేసుకొని విఆర్వో దేగల సత్యనారాయణ పై కేసునమోదు, శాఖాపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమము కొనసాగిస్తామని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం వారు తెలియచేయుచున్న.

## ఏసీబీ కోర్టుకు హాజరైన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి...




పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు, లోకేష్, నారాయణలతో సహా 20 మందిపై 2022లో కేసు నమోదు చేయడం జరిగింది. ఏపీ సిఐడి పోలీసులు 2022లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి 2024లో సుమారు 10 వేల పేజీల సాక్షాదారాలతో చార్జిషీట్ వేయడం జరిగింది. లింగమనేని రమేష్ చంద్రబాబు ద్వారా లబ్ధి పొందారని సిఐడి కోర్టు ఆనాడు అటాచ్మెంట్ నోటీసు కూడా పంపింది సిఆర్ పిసి 161 కింద వందలాదిమంది ఈ కేసులో స్టేట్మెంట్లు ఇచ్చారు సి ఆర్ పి సి 164 కింద ఆనాడు కోర్టులో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్టేట్మెంట్లు ఇచ్చారు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తెర వెనుక మంత్రాంగం నడుపుతూ మిస్టేక్ ఆఫ్ యాక్ట్ ద్వారా తన మీద ఉన్న కేసులు కొట్టివేయించుకుంటున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పెద్ద బాలశిక్షలా.అమలుపరుస్తున్నారు ఆనాటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లతోనే ఈ కేసులో ఏమీ లేదని చెప్పిస్తున్నారంటే ఏ స్థాయిలో బెదిరింపులకు పాల్పడ్డారో అర్థమవుతుంది పోలీసులు భయపడినా, ప్రలోభ పడినా కోర్టులో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాం ఈ కేసు ఈ నెల 31వ తేదీకి వాయిదా..

## దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం దివ్యాంగ శక్తి

### దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం
### 'దివ్యాంగ శక్తి'కి నేడు మంగళగిరిలో సీఎం శ్రీకారం
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి17: దివ్యాంగుల సంక్షేమం, వారి స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం మంగళగిరిలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులు నేరుగా లబ్ధి పొందనుండగా, సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని, ఇప్పటివరకు ఉన్న పరిమితులను విస్తరించి 4 నుంచి 21 రకాల వైకల్య వర్గాలకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు 50 శాతం టికెట్ రాయితీ కల్పించడం ద్వారా వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు రూ.207 కోట్లు ఆర్టీసీకి చెల్లించనున్నదని వివరించారు. ఉగాది పండుగ సందర్భంగా దివ్యాంగులకు ఈ పథకం ప్రత్యేక కానుకగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ , నారా లోకేష్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో భోజనం చేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే రోజు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని చెప్పారు. పర్చూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు పర్చూరు బస్టాండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదై రూ.1826 కోట్ల వ్యయం జరిగినట్లు తెలిపారు. అదే విధంగా 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి 2026–27 బడ్జెట్‌లో రూ.4,582 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా 'దివ్యాంగ శక్తి' పథకం కీలకంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## గ్యాస్ కొరత లేదు... ఆందోళన అవసరం లేదు




గుంటూరు, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: జిల్లాలో గృహ అవసర గ్యాస్ కొరత లేదని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. గుంటూరు జిల్లాలో ఎల్.పి.జీ గ్యాస్ పంపిణీ విషయంలో వస్తున్న వార్తలపై వాస్తవాలను పరిశీలించుటకు మంగళవారం

జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. గుంటూరు బస్టాండ్ దగ్గరలో ఉన్న ఏపి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎల్.పి.జీ ఏజెన్సీను తనిఖీ చేశారు. ఏజెన్సీలో ఎన్ని కనెక్షన్లు ఉన్నవి, ఎన్ని బుకింగ్ లు చేసి ఉన్నవి, ఎన్ని సిలిండర్లు అందుబాటులో ఉన్నవి అడిగి తెలుసుకున్నారు.

# వీధి కుక్కల వలన ఎదురయ్యే సమస్యలను శాశ్వతంగా పరిష్కారం, నగర కమిషనర్ కె.మయూర్ అశోక్...







పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. నగరంలోని వీధి కుక్కల దాడులపై ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా నల్లచెరువు వంటి సున్నిత ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా 'స్నేహ ఏజెన్సీ'కి యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసి) పనుల నిమిత్తం వర్క్ ఆర్డర్ ఇచ్చామని, పొన్నూరు రోడ్డులో కొత్తగా నిర్మించిన ఏబీసీ సెంటర్‌లో అన్ని వసతులు పూర్తి చేసి మంగళవారం నుండి కార్యకలాపాలు ప్రారంభించామన్నారు. నగరవ్యాప్తంగా కుక్కలను పట్టుకోవడం, వాటికి సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్సలు (ఏబీసి) చేయడంతో పాటు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ (ఏఆర్వీ) అందించడం వంటి పనులను క్రమపద్ధతిలో నిర్వహించడానికి వార్డ్ ల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నేతృత్వంలో ఏబీసి జరగాలని తెలిపారు. గత కొన్ని రోజులుగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మార్చి 13 నుండి 17 వరకు మొత్తం 117 కుక్కలను పట్టుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కోర్ట్, ఎస్పీ ఆఫీస్ మరియు నల్లచెరువు ప్రాంతాల్లో పట్టుకున్న కుక్కలకు మంగళగిరి మరియు గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన పొన్నూరు రోడ్డులోని ఏబీసి సెంటర్లలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మంగళవారం ఒక్క రోజే నల్లచెరువు ప్రాంతంలో 100కు పైగా కుక్కలను పట్టుకుని పొన్నూరు రోడ్డు ఏబీసీ సెంటర్‌కు తరలించామని, వీటన్నింటికీ బుధవారం శస్త్రచికిత్సలు పూర్తి చేస్తామని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శస్త్రచికిత్సలు మరియు వ్యాక్సినేషన్ పూర్తయిన తర్వాత, ఆ కుక్కలను తిరిగి అవి పట్టుబడిన ప్రాంతాల్లోనే విడిచిపెట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఏబీసిని వేగంగా చేసేందుకు మంగళగిరి మున్సిపల్ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, నగరవాసులకు వీధి కుక్కల నుండి సమస్య నుండి విముక్తి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

# రైతన్న సంక్షేమమే ధ్యేయం క్షేత్రస్థాయిలో రైతన్నా మీకోసం వారోత్సవాలు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్నా మీకోసం వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాపట్ల మండలం జమ్మలపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడిన ముఖ్యాంశాలు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేస్తోంది. గత ప్రభుత్వం కేవలం రూ. 7,500 ఇస్తే, మన ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రూ. 14,000 ఇస్తూ రైతులకు అండగా నిలుస్తోంది. పంచసూత్రాల అమలు సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు నేరుగా ఆర్థిక సాయం అనే ఐదు ప్రధాన సూత్రాలతో ముందుకు సాగుతోంది సాంకేతిక విప్లవం రైతు చేతికి సాంకేతికతను అందించడమే లక్ష్యంగా డ్రోన్లు, ఏఐ మరియు రోబోటిక్స్



వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ప్రవేశపెడుతున్నాము. రైతులు తమ పంటలను 2.0 యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. రైతు భరోసా: 2026-27 వ్యవసాయ సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయి. రైతుల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను విశ్లేషించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తాము. కార్యక్రమ విశేషాలు: ఎమ్మెల్యే స్వయంగా రైతు ఇళ్లను సందర్శించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన ఆత్మీయ లేఖను మరియు పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లను అందజేశారు. రైతుల ఖాతాల్లోకి జమ అయిన రూ. 6,000 (అన్నదాత సుఖీభవ 3వ విడత) నిధుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, సొసైటీ ఛైర్మన్ చెన్నుపాటి కిషోర్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు బలరామమూర్తి, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం. వేమూరు తరలి రావాలి: జోజి బాబు



భట్టిప్రోలు, పెన్ పవర్ మార్చి, 17: దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకం బుధవారం ప్రారంభమవుతుందని దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోజి బాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో జోజి బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ఈ పథకాన్ని ప్రారంభించ ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 11.16 లక్షల దివ్యాంగులకు కూటమి ప్రభుత్వ ఉగాది కానుక అందిస్తున్నట్లు జోజి బాబు తెలిపారు. దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం గం11లకు వేమూరు రైల్వే గేటు వద్దకు ప్రతి ఒక్క దివ్యాంగులు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరి శాసనసభ్యులు రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు అన్నారు. ఈ సమావేశంలో రేపల్లె నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు మంచాల స్టాలిన్,బుసా శ్రీనివాస్,డొక్కు పోతురాజు,కనపర్తి పుల్లారెడ్డి,ఆలా శ్రీనివాసరావు,వీసం చిన్నమాల కొండయ్య,కుంచాల కోటేశ్వరరావు,గుంజ ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనే ధ్యేయంగా శిక్షణ




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 17: ఎడ్లపాడు : మండలంలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బందికి ఈ సందర్భంగా సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామాల సర్వతోముఖ అభివృద్ధికి అవసరమైన తొమ్మిది ప్రధాన అభివృద్ధి సూచీలపై శిక్షకులు వివరించారు. పేదరికం లేని గ్రామం, ఆరోగ్యకరమైన గ్రామం, బాలల స్నేహపూర్వక గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామం, పచ్చదనం--పరిశుభ్రత కలిగిన గ్రామం, మౌలిక వసతులు ఉన్న గ్రామం, సామాజిక భద్రత కలిగిన గ్రామం, సుపరిపాలన ఉన్న గ్రామం, మహిళలకు భద్రతతో కూడిన స్నేహపూర్వక గ్రామం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి హేమలతా దేవి, ఉప మండల అభివృద్ధి అధికారి ఎస్.కె. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ప్రజాప్రతినిధి తన పరిధిలోని గ్రామం లేదా వార్డులో ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వంకాయలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి బాపిరాజు శిక్షకుడిగా వ్యవహరిస్తూ అంశాల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు, వార్డు సభ్యులు మరియు మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వం అందించే వివిధ పథకాల ఆర్థిక సహాయంతో గృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్: పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17: ప్రభుత్వము ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వి సి హాల్ నుండి జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకరావు,గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వరరావు లతో కలసి జిల్లా లో జరుగుతున్న గృహ నిర్మాణం,ఆస్తి, ఇంటి పన్ను వసూలు, యూనిఫైడ్ సర్వే, వంటి అంశాల పై యం పి డి ఓ లు,గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ లు,డి ఈ లు, ఏ ఈ ల లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని గృహ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చూచించారు. ఇండ్లు లేని వారికి ప్రభుత్వం మంజూరు చేసిన గృహ లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొని విదంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వము ఇంటి స్థలం తో పాటుగా ఇంటి పట్టా మంజూరు చేసిందని లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసే పై కం తో పాటుగా ప్రభుత్వము అందించే వివిధ రకాల పథకాల అర్థక సహాయం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణం తో పాటుగా మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ. 30 వేలు మరియు డ్వాక్రా సంఘం ద్వారా ఆర్థిక సహాయం వస్తుందని దాని సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకోవాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు,సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణం పై మండలాల వారిగా సమీక్ష సమావేశం



నిర్వహించారు. జిల్లా లో జరుగుతున్న యూనిఫైడ్ సర్వ పెండింగ్ లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్తి, ఇంటి పన్ను వసూలలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకు రావాలని యం పి డి ఒలను ఆదేశించారు. ఆస్తి,ఇంటి పన్నులు వసూలు పై ప్రతి రోజు రిపోర్టు పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మండలాల నుండి యం పి డి ఓ లు,గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ లు,డి ఈ లు, ఏ ఈ లు, పంచాయతీ సెక్రటిరీలు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుకు చేయూత ఇవ్వాలి. ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలి...జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ...





పెన్ పవర్, విజయవాడ, మార్చి, 17. జిల్లాను సేంద్రియ వ్యవసాయ ఉత్పతులకు హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషిచేయాలని, ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన 555 బ్రాంచ్‌ల ద్వారా అందుతున్న సేవలు, వివిధ బ్యాంకింగ్ సూచికల్లో పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన తదితరాలపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 83,500 కోట్లు లక్ష్యం కాగా డిసెంబర్ 31 నాటికి రూ. 88,269 కోట్ల పంపిణీతో 106 శాతం మేర లక్ష్యాన్ని సాధించినట్లు ఎల్‌డీఎం వివరించారు. ప్రాధాన్య రంగంలో 79 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 123 శాతం మేర చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రకృతి సాగు ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువైందని.. భవిష్యత్తు అంతా ఆర్గానిక్ ఉత్పత్తులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 వేల ఎకరాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్ జరుగుతోందని.. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో లక్షకు పైగా ఎకరాల్లో ఈ విధానం అమలు దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఫార్మింగ్ రైతులకు రుణ మద్దతు అందించాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయం, పశు సంవర్ధక, ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. పీఎంఈజీపీ, ముద్రా, పీఎం విశ్వకర్మ, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) తదితర పథకాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు భాగస్వాములుగా వ్యవహరించి, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి రుణాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) సాధనలో బ్యాంకులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని చెప్పారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, స్వయం సహాయక మహిళా సంఘాలు, యువతకు ఆర్థిక సహాయం అందించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి సమష్టి కృషి అవసరమన్నారు. కౌలు రైతులకు రుణాలకు సంబంధించిన లక్ష్యాలను కూడా చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో బ్యాంకింగ్ పాత్రను వివరించారు.

కృత్రిమ మేధ (ఏఐ )వంటి సాంకేతిక నైపుణ్యాలు మహిళా పారిశ్రామికవేత్తల జీవితాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయనే అంశాన్ని కూడా వివరించారు. సమావేశంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యతరంగ నాబార్డు పొటన్షియల్ లింక్డ్ రుణ ప్రణాళిక (రూ. 39,038 కోట్లు)ను ఆవిష్కరించారు.

సమావేశంలో లీడ్ బ్యాంక్ యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్‌బీఐ మేనేజర్ రాజేష్ కుమార్ కుంద్, నాబార్డు డీడీఎం ప్రథ్వి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌సేతి డైరెక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు....

# మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి...ఎమ్మెల్యే గళ్ళా మాధవి....





పెన్ పవర్, గుంటూరు, మార్చి, 17. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. సమిష్టి కృషి ద్వారానే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ప్రతి మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుందని, మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడుతుండటం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే అనేక సమస్యలను పరిష్కరించి మహిళలకు న్యాయం చేయగలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏకైక మహిళా ఎమ్మెల్యేగా మహిళల పట్ల ప్రత్యేక బాధ్యతతో పనిచేస్తున్నానని తెలిపారు. మహిళల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని వేగంగా పరిష్కరించడం తమ కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక్క నెలలోనే సుమారు 3000 కుక్క కాటుకు సంబంధించిన కేసులు నమోదవ్వడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందన్నారు. వీధి కుక్కల సమస్య ఒకరి సమస్య కాదని, ఇది సమాజం మొత్తానికి సంబంధించినదని పేర్కొన్నారు. ప్రజలు, జంతు ప్రేమికులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి పనిచేస్తేనే దీని పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు.

కేవలం ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా మాత్రమే సమస్యకు పూర్తి పరిష్కారం రాదని, సమగ్ర ప్రణాళిక అవసరమని చెప్పారు. జంతు ప్రేమికులు కూడా సమస్య తీవ్రతను అర్థం చేసుకొని మానవుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు. త్వరలో అన్ని వర్గాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యకు స్థిరమైన పరిష్కారం కనుగొనే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాజకీయ నాయకుడి పాత్రను పక్కన పెట్టి, తరగతి గదిలో టీచర్ గా మారిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

## ఎండాకాలం జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన

## విద్యార్థులతో సందడి, భోజన సౌకర్యాల పరిశీలన

## తిలక్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట పెన్ పవర్ మార్చి17: పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న తిలక్ హైస్కూల్‌ను మంగళవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా ప్రమాణాలను, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. కాసేపు రాజకీయ నాయకుడి పాత్రను పక్కన పెట్టి, ఎమ్మెల్యే విద్యార్థులకు పాఠాలు బోధించే టీచర్‌గా మారి క్లాస్ తీసుకున్నారు. క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా గడుపుతూ ముచ్చటించారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచిస్తూ, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏప్రిల్, మే నెలల వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులకు ఎండల తీవ్రతపై అవగాహన కల్పించారు. ఎండాకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండలో తిరగకుండా ఇంట్లోనే ఉండి చదువుకోవాలని, ఎక్కువగా నీరు, పండ్ల రసాలు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

సెలవులను వృథా చేయకుండా సృజనాత్మక పనుల్లో నిమగ్నం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనుల వేగవంతం పై చర్చ -- ఎమ్‌డీ అరుణ్ బాబును కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## నరసరావుపేట నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణ పురోగతి పై వివరాలు అడిగి తెలుసుకున్న ఎండి అరుణ్ బాబు




నరసరావుపేట పెన్ పవర్ మార్చి17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.అరుణ్ బాబు ఐఏఎస్‌ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న గృహ నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల పై చర్చించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే నిర్మాణ సామగ్రి అందుబాటు, భూముల సమస్యలు, మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్‌డీ అరుణ్ బాబు ప్రభుత్వం నిర్ణయాల ప్రకారం పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండారుపల్లి విశేశ్వర్ రావు ఉన్నారు.

# గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## జిల్లా అభివృద్ధి, గ్రామీణ సమస్యల పరిష్కారం పై విస్తృత చర్చలు





నరసరావుపేట పెన్ పవర్ మార్చి17: నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గుంటూరు జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టియానను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఇద్దరూ సమగ్రంగా చర్చించారు. అలాగే పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లా అభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ఘనంగా వెలగం గణేష్ పుట్టినరోజు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలతో చాటుకున్న 'మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్





పొన్నూరు: పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణ ప్రముఖులు అందరికీ సుపరిచితులు హోటల్ రాంబాబు మెస్‌అధినేత వెలగం గణేష్ పుట్టినరోజును పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మానవత్వంతో స్పందించి రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో అన్నార్తులకు, వికలాంగులకు మరియు వృద్ధులకు అండగా నిలిచారు గుంటూరు బ్లైండ్ స్కూల్ నందు విద్యార్థులకు మిక్సర్ గ్రైండర్, బిస్కెట్లు మరియు చాక్లెట్లు పంపిణీ చేశారు. అంధ విద్యార్థుల అవసరాలను గుర్తించి ఈ సాయం అందించడం పట్ల పాఠశాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు మధిర ఖమ్మం జిల్లా మధిరలోని ఆదరణ సేవ వృద్ధాశ్రమంలో వృద్ధుల అవసరార్థం కుక్కర్ నుఅందజేశారు వయసు మళ్ళిన వారు పడుతున్న ఇబ్బందులను గమనించి వారికి వంట పరంగా వెసులుబాటు కలిగించే ఉద్దేశం తో ఈ కుక్కర్ ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టిఉమాశంకర్ మాట్లాడుతూ గణేష్ అన్న పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షణీయమని కేక్ కటింగ్ పార్టీలతో డబ్బులు వృధా చేయకుండా కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే రీతిలో వెలగం గణేష్ పుట్టినరోజును నిర్వహించడం సంతోషంగా ఉంది అని తెలిపారు రక్తదానంతో పాటు ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో తాము ఎప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు కార్యక్రమంలో సంస్థ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి కార్యదర్శి గుడివాడ పవన్ తదితరులు పాల్గొన్నారు ట్రస్ట్ ఫోన్ నెంబర్8333089722

# మాచవరం హైస్కూల్ లో ఎమ్మెల్యే ఇంటూరి ఆకస్మిక తనిఖీ

## వసతులు పరిశీలించిన నాగేశ్వరరావు

## మెనూ సక్రమంగా పాటించాలని ఉపాధ్యాయులకు సూచన





కందుకూరు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: కందుకూరు మండలం మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెనూ అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా, రుచి మరియు నాణ్యత ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ... వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు ఇన్చార్జ్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించి, వెంటనే పరమతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య, స్థానిక నాయకులు చిరంజీవి రెడ్డి ఉన్నారు.

# ప్రమాదాలు తగ్గాయి... ఇదే చొరవ కొనసాగించాలి



,గుంటూరు, పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: జిల్లాలో గత ఏడాది కంటే రహదారి ప్రమాదాలు తగ్గాయని, ఇదే చొరవ కొనసాగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. రహదారి భద్రత కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం రహదారి ప్రమాదాలు తగ్గింపుపై అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. గత 2024 సంవత్సరంలో 1046 ప్రమాదాలు జరిగాయని, 2025 సంవత్సరంలో 910 జరిగాయని తెలిపారు. రహదారి ప్రమాదాలు వలన ఎప్పుడూ జరిగే మరణాలు 2025 సంవత్సరంలో 19 శాతం తగ్గాయని చెప్పారు. రహదారి ప్రమాదాలు ఇంకా తగ్గించాలని, బ్లాక్ స్పాట్ లు వద్ద ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఉంటే అటువంటి ప్రదేశాల్లో తీసుకోవలసిన చర్యలుపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఐ రాడ్ లో అన్ని ఆసుపత్రులు నమోదు కావాలని అన్నారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మద్యం తీసుకుని వాహనాలు నడిపే వారిపై నిరంతరం డ్రైవ్ చేపడుతున్నామని అన్నారు. సర్వీసు రహదారి నుండి జాతీయ రహదారిపైకి ప్రవేశించే రహదారుల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాల్సిన అవసరం ఉందని వివరించారు.హౌహౌనుండి జాతీయ రహదారిపైకి ప్రవేశించే ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించే విధంగా ప్రత్యేక బృందాలతో అవగాహన చేపడుతున్నామని చెప్పారు. ఉప రవాణా కమిషనర్ సీతారామి రెడ్డి మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ లు గుర్తించమని, జాతీయ రహదారి పనులు జరుగుతున్న ప్రదేశాల వద్ద ప్రజలు వేగ నియంత్రణ పాటించాలని అన్నారు. జాతీయ రహదారి సాధికార సంస్థ అధికారులు మాట్లాడుతూ జాతీయ రహదారి పనులు త్వరలో పూర్తి చేయనున్నామని చెప్పారు. రహదారులు భవనాల శాఖ ఇంజనీర్లు మాట్లాడుతూ 14 బ్లాక్ స్పాట్ లు గుర్తించమని, వాటి వద్ద చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు సమర్పించమన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్హౌహౌకె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డి ఎస్పీ బి.శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ



జగ్గయ్యపేట పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17: బార్ అసోసియేషన్ 2026–
–27 సంవత్సరానికి జరగబోయే ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విజయవంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి కె. మార్షల్ స్టాలిన్ తెలిపారు. ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా పూర్తయిందని వెల్లడించారు. తదుపరి ఎన్నికల ప్రక్రియ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని తెలియజేశారు. 1)అధ్యక్ష పదవికి 1.ఎ.సుందరరావు, 2.డి.నాగేశ్వరరావు, 3.బి. జోగేంద్ర కుమార్, 4.ఎం.వీరాంజనేయులు న్యాయవాదులు నామినేషన్ దాఖలు చేసారు. 2)ప్రధాన కార్యదర్శి పదవికి 1. రావూరి వీరలక్ష్మినారాయణ, 2. జి. కృష్ణం రాజు 3. ఎం. వీరాంజనేయులు 4. జి. ఫణి కుమార్ మరియు 5. జె. వెంకట్రావు న్యాయవాదులు నామినేషన్లు దాఖలు చేశారు 3)ఉపాధ్యక్ష పదవికి 1.ఎల్. మాధురి, 2. బి. దేశింగు రాజు, 3. డి.నాగేశ్వరరావు న్యాయవాదులు నామినేషన్ దాఖలు చేశారు 4)జాయింట్ సెక్రటరీ పదవికి 1.డి. వెంకట కృష్ణ 2. జి. కృష్ణం రాజు న్యాయవాదులు నామినేషన్లు దాఖలు చేశారు 5) కోశాధికారి పదవికి ఎం. ప్రతిభ న్యాయవాది నామినేషన్ దాఖలు చేశారు 6)మహిళా ప్రతినిధి పదవికి ఎస్. జ్యోతి న్యాయవాది నామినేషన్ దాఖలు చేశారు 7)లైబ్రేరియన్ పదవికి జె.సుమజ న్యాయవాది నామినేషన్ దాఖలు చేశారు 8)క్రీడలు మరియు సాంస్కృతిక పదవీకి బి. చిన్నగాంధీ న్యాయవాది నామినేషన్ దాఖలు చేశారు ఈ నెల 18 న నామినేషన్ల ధృవీకరణ, 19 న ఉపసంహరణ 21 న పోటీదారుల పేర్లు ప్రకటించి 22 వ తేదీ న ఓటర్ల జాబితా సిద్ధం చేసి 27న ఎన్నికలు నిర్వహిశీచటం జరుగుతుంధి అని ప్రకటించారు

# హౌసింగ్ లబ్దిదారులు త్వరగ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి.





ఉలవపాడు పెన్ పవర్ ప్రతినిధి మార్చి 17:జిల్లా హౌసింగ్ శాఖప్రాజెక్ట్ డైరెక్టర్పి శ్రీనివాస ప్రసాద్ లబ్దిదారులకు తమ గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు దిరెక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ వెల్లడించారు. ఉలవపాడు మండలం లోని వెస్ట్ సైడ్ యస్ సి కాలనీ కొల్లూరుపాడు ,ఈస్ట్ సైడ్ యస్ సి కాలనీ కొల్లూరుపాడు మరియు నియర్ డిగ్రీ కాలేజీ లేఔట్ లలో మంగళవారం రోజున జిల్లా ప్రాజెక్టు దిరెక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ పరిశీలించి లబ్దిదారులతో ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని తెలియజేశారు . యస్ టి లకు 75000/-, యస్ సి మరియు బి సి లకు 50000/-రూపాయలు అదనముగా వస్తుంది అని తెలియబరిచారు. మరియు మరుగు దొడ్లు కూడా మంజూరు అయినది. మరుగు దొడ్లు త్వరగా కట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో ఉలవపాడు హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ షైక్ గౌస్ బాష మరియు వర్క్ ఇన్స్పెక్టర్ సి హెచ్ మురళి తదితరులు పాల్గొన్నారు.